క్లుప్తంగా

ఆహ్వానం



ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందిస్తున్న నాయకులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల కేంద్రం చిలప్‌చెడ్‌లో ఈ నెల 29 (బుధవారం) నుంచి వచ్చే నెల 1వ తేదీ శనివారం వరకు నాలుగు రోజుల పాటు జరగబోయే గంగాభవాని జాతర మహోత్సవానికి రావాలని సోమవారం ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి గ్రామ నాయకులు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో చిలప్‌చెడ్ గ్రామ ఉప సర్పంచ్ హన్మంత్, బీఆర్ఎస్ నాయకులు దుర్గారెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందిస్తున్న ఎంపీపీ సబిత, సర్పంచ్ మహేశ్వరి

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలంలోని వల్లూరు గ్రామానికి చెందిన దొడ్ల నవీన్ అనే వ్యక్తికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన నిధులకు సంబంధించి చెక్కును సోమవారం నార్సింగి ఎంపీపీ చిందం సబిత, సర్పంచ్ మహేశ్వరి అందజేశారు. కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు అబ్దుల్ వహీద్, ఉప సర్పంచ్ రాములు, వార్డు సభ్యుడు పెంటయ్య, పార్టీ నాయకులు నర్సింలు, అంబరీశ్, శ్రీనివస మహేశ్, సురేశ్, పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

రేగోడ్(మెదక్): మండల కేంద్రం రేగోడ్‌లోని మహాత్మా గాంధీ విగ్రహం నుంచి గ్రామ పంచాయతీ వరకు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులను సోమవారం సర్పంచ్ నర్సింలు, ఎంపీటీసీ నర్సింలు ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సుభాష్, నాయకులు ఫాజిల్, రాజ్‌కమాల్, మునీర్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

చేగుంట(తూప్రాన్): మండలంలోని సోమ్లా తండాలో సోమవారం సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఎంపీటీసీ గణేశ్, ఉప సర్పంచ్ శ్రీను, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి



పరీక్ష సామగ్రి అందిస్తున్న దృశ్యం

శివ్వంపేట(నర్సాపూర్): విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని సర్పంచ్ బాలమణి అన్నారు. మండల పరిధిలోని చిన్నగొట్టిముక్ల ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ఎంపీపీ కల్లూరి హరికృష్ణ సమకూర్చిన పరీక్ష సామగ్రిని సోమవారం సర్పంచ్ అందజేశారు. పదిలో మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు గుర్తింపు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఇందుమతి, బీఆర్ఎస్ నాయకులు పైనం సందీప్, శేఖర్‌రెడ్డి, సలీం, గౌస్, యాదగిరి, మైపాల్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మహాసభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

నర్సాపూర్: స్టూడెంట్ ఫర్ డెవలప్‌మెంట్(ఎస్ఎఫ్‌డీ) జాతీయ మహాసభ ఏప్రిల్ 1న మెదక్‌లో ఏర్పాటు చేశామనిపట్టణ కన్వీనర్ సుజిత్ రెడ్డి చెప్పారు. మహాసభ వాల్‌పోస్టర్‌ను సోమవారం నర్సాపూర్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సుజిత్‌రెడ్డి, ఇతర ప్రతినిధులు రాహుల్‌గౌడ్, అక్షయ్‌గౌడ్ పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ ధర్నాను విజయవంతం చేయండి

చిన్నశంకరంపేట(మెదక్): టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సమస్యలపై ఈ నెల 28న హైదరాబాద్‌లోని ఇందిర పార్క్ వద్ద నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రమేశ్, వేణుగోపాలచారి కోరారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



నర్సాపూర్ రూరల్: సైకిల్ ర్యాలీలో విద్యార్థులు, అంగన్‌వాడీ టీచర్లు



శివ్వంపేట(నర్సాపూర్): విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్

శివ్వంపేట(నర్సాపూర్): పోషకాహారం తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వసుమతి అన్నారు. సోమవారం మండల పరిధిలోని గోమారంలోని పాలిటెక్నిక్ కళాశాలలో పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా చిరుధాన్యాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని చెప్పారు. పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పద్మ, సంతోష, పావని ఉన్నారు.

నర్సాపూర్ రూరల్: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ్‌లో భాగంగా పట్టణంలో సోమవారం పెద్దచింతకుంటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ యమ్మా భార్గవి పాల్గొని విద్యార్థులకు ఆకుకూరలు, రక్తహీనతతో బాధపడే గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలు తీసుకోవాల్సిన ఆహారంపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు హిమోగ్లోబిన్ టెస్టులు చేయించారు. చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివకుమార్, ప్రిన్సిపాల్ దామోదర్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

అవంచలో..

మండలంలోని ఆవంచలో సోమవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ముందుగా పాఠశాల విద్యార్థులతో సైకిల్ ర్యాలీ నిర్వహించి వ్యక్తిగత పరిశుభ్రత, రక్తహీనత, పోషకాహారం, హ్యాండ్ వాష్‌తో పాటు ఆయా అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అవంచ, ఎల్లాపూర్, మాదాపూర్ గ్రామాల అంగన్వాడి టీచర్లు పాపారాణి, పద్మ జ్యోతి, రేణుక తదితరులు పాల్గొన్నారు.



నర్సాపూర్ రూరల్: చిరుధాన్యాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

రామాలయ అభివృద్ధికి కృషి

నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట(మెదక్): పెద్దశంకరంపేటలోని పురాతన రామాలయం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం పెద్దశంకరంపేటలోని రామాలయంలో వేద బ్రాహ్మణోత్తముల ఆధ్వర్యంలో పూజలు చేసి నూతన రథం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పెద్దశంకరంపేట పట్టణానికి చెందిన ఆసూరి శేషాచారి విజయలక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు రామచంద్రాచారి, వేణుగోపాలచారి, ఆసూరి మురళి పంతులు కుటుంబం రూ.15 లక్షల ఖర్చుతో నూతనంగా తయారు చేయించిన రథాన్ని ఆలయానికి అందజేయడం అభినందనీయమన్నారు. ఈ ఆలయ పునర్నిర్మాణంలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆలయ నిర్మాణ నమూనాను దేవాదాయ శాఖ పంపిస్తే, నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మురళి పంతులు, ఆలయ కమిటీ అధ్యక్షులు కనకరాజు, సర్పంచ్ పలువుల సత్యనారాయణ, పీఆర్‌టీయూ జిల్లా గౌరవ అధ్యక్షుడు రామచంద్ర చారి, ధర్మకర్త మండలి సభ్యులు కందుకూరు రవి, ఆర్యన్ సంతోష్ కుమార్, సుభాష్ గౌడ్, వేణుగోపాల్ గౌడ్, రాగం సిద్దేశ్వర్, జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



నూతన రథానికి పూజలు చేస్తున్న ఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

ఆర్థికసాయం



నగదు అందిస్తున్న రాజిరెడ్డి

నర్సాపూర్: టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి తన పుట్టిన రోజును పురస్కరించుకొని ఇద్దరు ఆడ శిశువుల కుటుంబాలకు ఆర్థికసాయం అందజేశారు. పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో సోమవారం జన్మించిన ఆడ శిశువుల రెండు కుటుంబాలకు రూ.11వేల చొప్పున ఆర్థికసాయం అందించారు.

గీత కార్మికులను బెదిరించడం తగదు

నర్సాపూర్: కల్లు గీత లైసెన్సులు లేకుండా కల్లు వ్యాపారం చేయడంతో పాటు గీత కార్మికులను బెదిరిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌గౌడ్ అధికారులను కోరారు. ఆయన సోమవారం మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదలకు చెందిన ఓ వ్యక్తి కల్లు గీత లైసెన్సు లేకుండా తన భూమిలో ఈత చెట్లను పెంచి ఇతర ప్రాంతాలకు చెందిన గీత కార్మికులతో ఈతచెట్ల నుంచి కల్లు తీసి అమ్ముతున్నాడన్నారు. లైసెన్స్ లేకుండా కల్లు వ్యాపారం చేస్తూ కల్లు గీత వృత్తిపైనే ఆధారపడిన గీత కార్మికులకు అన్యాయం చేస్తున్నాడని సంగారెడ్డి జిల్లాలోని పటాన్‌చెరు ఎక్సైజ్ అధికారులకు పలుమార్లు విన్నవించినా స్పందించలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇటీవల రాష్ట్ర ఎక్సైజ్ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, పలువురు రాష్ట్ర అధికారులకు వినతిపత్రాలు అందజేయగా, మంత్రి సానుకూలంగా స్పందించారని వివరించారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు

అల్లాదుర్గం(మెదక్): మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి హెచ్చరించారు. సోమవారం రాత్రి అల్లాదుర్గంలో వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడపితే.. ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం ప్రారంభం

నర్సాపూర్ రూరల్: మండలంలోని అహ్మద్ నగర్‌లో హైదరాబాద్ బేగంపేటకు చెందిన మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ శిబిరం ఈనెల 31 వరకు కొనసాగుతుందని శిబిరం నరేష్ కుమార్ తెలిపారు. ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఎన్ఎస్ఎస్ ప్రాధాన్యతను, స్వచ్ఛభారత్, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాల ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈనెల 31 వరకు ప్రతిరోజు ఓ కార్యక్రమాన్ని తీసుకొని ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని కొనసాగిస్తామని తెలిపారు. సర్పంచ్ లలిత, ఉపసర్పంచ్ మమత, నాయకులు మాధవరెడ్డి రాజేందర్‌రెడ్డి, రాజేందర్, నవీన్, రాజిరెడ్డి, మధుకర్‌రెడ్డి, పాఠశాల హెచ్ఎం రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఎన్ఎస్ఎస్‌లో బేగంపేట మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు

'పది' పరీక్షల ఏర్పాట్ల పరిశీలన

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లిలో వచ్చేనెల 3 నుంచి నిర్వహించే పదో తరగతి పరీక్షలకు కోసం చేస్తున్న ఏర్పాట్లను మండల ఇన్‌చార్జ్ ఎంఈఓ బుచ్చానాయక్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో కౌడిపల్లి ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలతోపాటు ముట్రాజ్‌పల్లిలో పదో తరగతి పరీక్ష కేంద్రాలు ఉన్నాయన్నారు. మూడు పరీక్ష కేంద్రాల్లో మండలంలోని పది ఉన్నత పాఠశాలలు, 3 గురుకుల పాఠశాలలకు చెందిన 605 మంది విద్యార్థులు వార్షిక పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు రాధకృష్ణ, శేషగిరిరావు, శ్రీనివాస్, ఎస్ఎంసీ చైర్మన్ జగన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక తరగతులను పరిశీలిస్తున్న ఎంఈఓ బుచ్చానాయక్

సంక్షిప్త వార్తలు

◆ **సన్మానం**



కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని రాయిలాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శిని సోమవారం ఘనంగా సన్మానించారు. కేంద్ర ప్రభుత్వం దీన్‌దయాల్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ నేషనల్ పంచాయతీ అవార్డుల్లో రాయిలాపూర్ గ్రామ పంచాయతీకి 5 అంశాల్లో అవార్డులు వచ్చిన విషయం విధితమే. దీంతో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కృష్ణ, ఉపాధ్యాయులు సర్పంచ్ కురుమ శేఖులు, పంచాయతీ కార్యదర్శి సలీం, తునికి శ్రీనల్లపోచమ్మదేవి ఆలయ ధర్మకర్త సంతోస్, ఎస్ఎంసీ చైర్మన్ ప్రవీణ్‌ను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు అంజలీదేవి, వసంత, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

◆ **బస్‌షెల్టర్‌కు భూమిపూజ**

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని సంగాయిపేట గ్రామంలో బస్సుషెల్టర్ నిర్మాణానికి టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి సోమవారం భూమిపూజ చేశారు. మండల అధ్యక్షుడు మల్లేశం గౌడ్, రంగంపేట పీఏసీఎస్ డైరెక్టర్ ప్రవీణ్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు రాజు, నాయకులు కృష్ణ, ఆగంగౌడ్, వెంకట్ గౌడ్, గ్రామస్తులు ప్రభాకర్, సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

27ఎన్‌ఆర్‌ఎస్62- భూమి పూజ చేస్తున్న రాజిరెడ్డి

◆ **మృతుల కుటుంబాలకు భరోసా**



శివ్వంపేట(నర్సాపూర్): అనారోగ్యంతో మృతి చెందిన పేద కుటుంబాలకు జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా సోమవారం పరామర్శించి, ఆర్థికసాయం చేశారు. మండలంలోని పోతులబోగూడ గ్రామానికి చెందిన గద్దె లక్ష్మమ్మ, గుండ్లపల్లి గ్రామానికి చెందిన ఎరుకలి నర్సయ్య, సికింద్లాపూర్‌కు చెందిన మంచు నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందారు. బాధిత కుటుంబాలకు రూ.5 వేల చొప్పున నగదుతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు శ్రీనివాస్‌యాదవ్, ఏనుగు సుధాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పెంటాగౌడ్, భిక్షపతి, లక్ష్మణ్, షఫీయొద్దీన్ తదితరులు ఉన్నారు.

◆ **తైబాజార్ వేలం**

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంట తైబాజార్ వేలం పాటను సోమవారం సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రుక్మాపూర్ గ్రామానికి చెందిన మ్యాకల రమేశ్ రూ.17 లక్షల 10వేలకు తైబాజార్ ను దక్కించుకున్నాడు. పంచాయతీ కార్యదర్శి రాణి, వార్డుమెంబర్లు గ్రామ నాయకులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

◆ **మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం**



చేగుంట(తూప్రాన్): మండలంలోని పోతాన్‌పల్లి ఉన్నత పాఠశాలలో కెనరాబ్యాంకు ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను సోమవారం ప్రారంభించారు. సర్పంచు సంతోష, డిప్యూటీ జనరల్ మేనేజర్ విజయ్‌కుమార్, మాసాయిపేట బ్రాంచి మేనేజర్ విఠల్‌రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ సతీష్‌కుమార్, సంపత్‌కుమార్, హెచ్ఎం రామారావు, నాయకులు బాలసాయి, ఎస్ఎంసీ చైర్మన్ గణేశ్, నాయకులు పాల్గొన్నారు.

◆ **దీక్షా శిబిరం సందర్శన**

రామాయంపేట(మెదక్): రెవెన్యూ డివిజన్ సాధనకై రామాయంపేటలో కొనసాగుతున్న దీక్షా శిబిరాన్ని సోమవారం వైఎస్సార్‌సీపీ నాయకులు సందర్శించి తమ సంఘీభావం తెలిపారు. అనంతరం వారికి పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు వనపర్తి రోహిత్‌కుమార్ కొబ్బరినీరు అందించి దీక్ష విరమింపజేశారు. ఆయనవెంట పార్టీ నాయకులు భానుచందర్, రాకేశ్, అభిలాష్, అవరింద్ ఉన్నారు.

వ్యవసాయ రంగానికి పెద్దపీట

నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

నర్సాపూర్: రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి పెద్దపీట వేస్తుందని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. నర్సాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ రాజుయాదవ్ కుటుంబం నర్సాపూర్‌లో నిర్మించిన రైసుమిల్లును ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పండించిన పంటను మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేసి, వారిని ఆదుకుంటుందన్నారు. కార్యక్రమంలో చైర్మన్ రాజుయాదవ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అన్నివర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

వెల్దుర్తి(తూప్రాన్): అన్నివర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపడుతుందని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఉప్పులింగాపూర్ గ్రామంలో రూ.35 లక్షలతో నిర్మించిన కల్యాణ మండపాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ స్వరూప, జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్, జెడ్పీ కోఆప్షన్ మన్సూర్, సర్పంచ్ భాగ్యమ్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, తహసీల్దార్ నాగవర్ధన్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.



వెల్దుర్తి(తూప్రాన్): కల్యాణ మండపాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనం

పీఏసీఎస్ చైర్మన్ దుర్గారెడ్డి

అల్లాదుర్గం(మెదక్): ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అల్లాదుర్గం పీఏసీఎస్ చైర్మన్ దుర్గారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని గడిపెద్దాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలలో అక్షయ పాత్ర ద్వారా మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలలోనే పేద విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నట్లు చెప్పారు. మన ఊరు – మన బడి పథకం కింద పాఠశాలలో సకల సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ప్రైవేట్ పాఠశాలలను తలదన్నేలా సౌకర్యాలు ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అమ్మయమ్మ, హెచ్ఎం గురునాథ్, ప్రభాకర్, స్థానిక నేతలు బచ్చు రమేశ్, అలీ హుసెన్, దుర్గారెడ్డి, విఠల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజనం ప్రారంభిస్తున్న నేతలు

బ్రహ్మోత్సవాలకు ముస్తాబు

కోదండరామస్వామి ఆలయంలో ఏర్పాట్లు

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో కొలువైన వందల ఏళ్లనాటి కోదండరామ స్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబు అయింది. ఏటా కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు వారం రోజుల పాటు నిర్వహిస్తారు. అందులో భాగంగా ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయానికి రంగులు వేయడంతో పాటు విద్యుత్ దీపాలతో అలంకరిస్తున్నట్లు సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈ నెల 30న సీతారామస్వామి కల్యాణోత్సవంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమై వారం రోజుల పాటు వివిధ రూపాల్లో స్వామివారి పల్లకి సేవ జరుగుతుందని వేద పండితుడు శాస్త్రుల వామనశర్మ వివరించారు. ఏప్రిల్ 5న రథోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయని చెప్పారు.



ముస్తాబైన కోదండరామస్వామి ఆలయం

రక్తహీనతపై అవగాహన



ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లిలోని గిరిజన బాలికల మినీ గురుకులంలో సోమవారం ఐసీడీఎస్ అంగన్‌వాడీ టీచర్లు కిషోర బాలికలు, విద్యార్థులకు రక్తహీనతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రక్తహీనతను నివారించేందుకు పాలు, ఆకుకూరలు, కోడిగుడ్డు ఆహారంలో ఎక్కువగా తినాలని తెలిపారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఫరీద, కమల, సుమిత్ర, నిర్మల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే బ్యాంక్ అభివృద్ధి

కొల్చారం(నర్సాపూర్): ఖాతాదారులు, ఉద్యోగుల సమష్టి కృషితోనే బ్యాంకు అభివృద్ధి బాటలో నడుస్తుందని కెనరా బ్యాంక్ తెలంగాణ విభాగం జీఎం అనురాధ అన్నారు. సోమవారం మండల కేంద్రం కొల్చారంలో నూతన బ్యాంకును డీజీఎం విజయ్ కుమార్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ నీరజ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



బ్యాంకును ప్రారంభిస్తున్న జీఎం అనురాధ

ఘనంగా ఎడ్లబండ్ల ఊరేగింపు



ఎడ్లబండ్లను ఊరేగిస్తున్న గ్రామస్తులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని జగ్గంపేట గ్రామంలో జరుగుతున్న నల్ల పోచమ్మ ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఎడ్లబండ్లను ఊరేగించారు. గ్రామస్తులు తమ ఎద్దులను, బండ్లను అందంగా అలకరించి, అమ్మవారి ఆలయం చుట్టూ ఊరేగించారు. కార్యక్రమంలో సర్పంచ్ మాంతప్ప, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అశోక్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

ట్రై సైకిల్ పంపిణీ

మెదక్ కలెక్టరేట్: జిల్లా దివ్యాంగులు, మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారిణి బ్రహ్మాజీ సోమవారం దివ్యాంగురాలికి ట్రైసైకిల్ అందజేశారు. చేగుంట మండల జప్తి శివనూర్ గ్రామానికి చెందిన దివ్యాంగురాలు హరిత తనకు ట్రైసైకిల్ ఇప్పించాలని ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు స్పందించిన కలెక్టర్ రాజర్షిషా ట్రైసైకిల్ పంపిణి చేయాలని డీడబ్ల్యూఓ అధికారికి ఆదేశించారు. ఈమేరకు బ్రహ్మాజీ హరతికి ట్రైసైకిల్ అందజేశారు.



ట్రైసైకిల్ అందిస్తున్న అధికారి

విద్యార్థి కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

తూప్రాన్: మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే బాలికల హాస్టల్‌లో ప్రిన్సిపాల్, వార్డెన్, ఇద్దరు టీచర్ల నిర్లక్ష్యంతో 8వ తరగతి విద్యార్థిని మృతి చెందిందని ఎస్ఎఫ్ఐ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, ఉపాధ్యక్షుడు జగన్ మెదక్ కలెక్టర్ రాజర్షిషాకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశామన్నారు. చనిపోయిన విద్యార్థి కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు.

'కంటి వెలుగు' ను సద్వినియోగం చేసుకోవాలి

అల్లాదుర్గం(మెదక్): కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శంకర్ చెప్పారు. సోమవారం అల్లాదుర్గంలోని కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంజయ్య యాదవ్, కార్యదర్శి సవిత, ఏపీఎం నాగరాజు , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

కొల్చారం(నర్సాపూర్): మండలం పోతంశెట్టిపల్లి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ మంజుల ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగరాణి, ఎంపీటీసీ భాగ్యలక్ష్మి, ఎంపీడీఓ గణేశ్ రెడ్డి, వైద్యాధికారి కృతికరెడ్డి, పంచాయతీ కార్యదర్శి అరుంధతి, నాయకులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని కుషన్‌గడ్డతండా పంచాయతీలో కంటి వెలుగు వైద్యశిబిరాన్ని సర్పంచ్ లావణ్యమోహన్ ఆధ్వర్యంలో ఎంపీపీ రాజునాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ లావణ్య, ఎంపీడీఓ శ్రీనివాస్, మండల బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు సార రామాగౌడ్, ఎంపీటీసీ స్వప్న,నాయకులు మోహన్, కిషన్‌గౌడ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.